ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 5 సంపుటి : 01 - సంచిక 169 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 21 - 9 - 2024 వెల - 2
Digital Edition

# కల్తీపై కేంద్రం సీరియస్.. జగన్‌కు చిక్కులు తప్పవా..



తిరుమల లడ్డూ వ్యవహారం కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలు చాలా సీరియస్‌గా ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువులు ఎంతో భక్తిభావంతో స్వీకరించే తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడంపై కన్నెర్ర చేస్తున్నారు. అసలేం జరిగిందంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో మాట్లాడారు.లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ చేయడంలో నిజానిజాలేంత అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెయ్యి నాణ్యత, కల్తీపై ఉన్న నివేదికలను అందించాల్సిందిగా సీఎం చంద్రబాబును కేంద్ర మంత్రి కోరారు. రాష్ట్ర నియంత్రణ అధికారులతో కూడా జేపీ నడ్డా మాట్లాడారు. ఆహార భద్రత ప్రమాణాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి చెప్పారు.

## ఘోర బస్సు ప్రమాదం..
## ముగ్గురు బీఎస్ఎఫ్ జవాన్లు మృతి

**బుద్గాం:** జమ్మూకశ్మీర్ లోని బుద్గాం జిల్లాలో శుక్రవారంనాడు ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పుల్వామా నుంచి బుద్గాం వెళు_న్న బస్సు ప్రమాదవశాత్తూ కింద నున్న లోయలోకి జారిపడటంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు సరిహద్దు భద్రతా దళ (బీఎస్ఎఫ్) జవాన్లు మృతి చెందారు. మరో 26 మంది గాయపడ్డారు. రెండో విడత అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బస్సులో వీరంతా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది. సమాచారం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు వెంటనే రంగంలోకి



దిగాయి. క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తున్నారు.

# ప్రకాశం జిల్లాలో నేడు సీఎం చంద్రబాబు పర్యటన..




**ప్రకాశం జిల్లా:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించనున్నారు. మద్దిరాలపాడు గ్రామంలో జరిగే 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరనున్నారు. 2.30 గంటలకు నాగులుప్పలపాడు మండలం, చదలవాడ చేరుకుంటారు. మద్దిరాలపాడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తారు. అనంతరం గ్రామ సభలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు సీఎం చంద్రబాబు తిరిగి ఉండవల్లి బయలుదేరి వెళతారు. కాగా సీఎం పర్యటన దృష్ట్యా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాగా ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. సీఎం చంద్రబాబు శుక్రవారం శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, రాజపురం గ్రామంలో పర్యటించాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో భాగంగా తొలిసభ జిల్లాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఆకస్మికంగా రద్దయినట్టు సమాచారం.

కాగా ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం ఇచ్చిన హామీల అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును జిల్లాకు చెందిన టీడీపీ ఎంపీ, పలువురు ఎమ్మెల్యేలు కోరారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా బుధవారం కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలతో మంగళగిరిలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాకు చెందిన టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు కొందరు చంద్రబాబును కలిశారు. ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు తదితరులు ఆయా సమస్యలను ప్రస్తావించారు. ఎంపీ మాగుంట సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఓ ప్రత్యేక లేఖను సీఎంకు ఇచ్చారు. ఎమ్మెల్యే జనార్దన్ ఒంగోలు కార్పొరేషన్ అవసరాలపై ఓ లేఖను ఇచ్చా రు. తాగునీటి సమస్యలు, ఇతర అంశాల పరిష్కా రానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డిలు లేఖలు అందజేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కనిగిరి నియోజకవ ర్గంలో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలకు వెంటనే చర్య లు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి కనిగిరి నియోజకవర్గంలో ఉన్న తాగునీటి సమస్యను వివరించి మంచినీటి పథకాల నిర్మాణాలకు అవసరమైన నిధులు ఇవ్వాలని కోరారు.

# తిరుమల లడ్డూ వివాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష..



ఏపీ సీఎస్ నీరబ్ కుమార్, పలువురు ఉన్నతాధికారులతో పాటు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, పార్థసారథి ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

లడ్డూ కల్తీ వివాదం అంశాన్ని సీఎం చంద్రబాబు చాలా సీరియస్ గా తీసుకున్నారు. ఈ అంశం దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశంగా మారుతోంది. లడ్డూ ప్రసాదం కల్తీ చేశారన్న వార్తతో కోట్లాది మంది శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో అనేక కల్తీలు జరిగాయన్న అంశం తీవ్ర దుమారం రేపింది. తిరుమలలో జరిగిన అపచారంపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది క్షమించరాని నేరం అంటున్నారు. తిరుపతి లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు ఉన్నాయని, అపవిత్ర పదార్థాల వాడారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.

తిరుమల లడ్డూ వివాదంపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమగ్ర వివరాలతో ఘటనపై వివరణ ఇవ్వాలని టీటీడీ ఈవో శ్యామలరావుని ఆదేశించారు. శ్రీవారి ఆలయ ప్రతిష్ట, భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. లడ్డూ వివాదంపై రివ్యూ నిర్వహించారు.

ఎట్టి పరిస్థితుల్లో తిరుమలలో అపవిత్ర కార్యక్రమాలకు చరమగీతం పాడతామని, తిరుమల పవిత్రను కాపాడతామనే మేసేజ్ ను కూటమి ప్రభుత్వం ఇస్తుందనే సందేశం పంపుతున్నారు సీఎం చంద్రబాబు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వైదిక, ధార్మిక పరిషత్తుల్లో చర్చించి చర్యలు తీసుకుంటామని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు.




హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ బుల్డోజర్లకు లైన్ క్లియర్ అయినట్లేనా? ఇప్పటికే హైదరాబాద్ వాసులను హడలెత్తిస్తున్న హైడ్రా బుల్డోజర్లు ఇప్పుడు బీఆర్ఎస్ భవన్లపైనా విరుచుకుపడే అవకాశముందా? కోర్టు తీర్పు నల్గొండకే పరిమితమైనా మిగిలిన చోట కట్టిన అనుమతుల్లేని బీఆర్ఎస్ కార్యాలయాలపైనా సర్కార్ ఉక్కుపాదం మోపనుందా? అనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అనుమతి లేని భవనాలను కూల్చేస్తే రాష్ట్రవ్యాప్తంగా నేలమట్టమయ్యే అవకాశాలు ఉన్న భవనాలు ఎన్ని? అది ఒక్క బీఆర్ఎస్ పార్టీకే పరిమితమా? మిగిలిన పార్టీ ఆఫీసులకూ వర్తిస్తుందా? సర్కార్ నిర్ణయమేంటి? కూల్చివేతల ప్రమాదం ఎదుర్కొంటున్న భవనాల లెక్క ఎంత?

2లో

# కూతురి ముచ్చట తీర్చిన పవన్ కళ్యాణ్..

**అమరావతి:** ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన కుమార్తె ఆద్య ముచ్చటను తీర్చారు. లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను పవన్ కళ్యాణ్, ఆయన కుమార్తె ఆద్య తిలకించారు. అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ఆద్య ముచ్చటపడ్డారు. కూతురి ఆసక్తిని గమనించిన పవన్.. వెంటనే ఆ కళాకృతులను కొనుగోలు చేశారు. వివిధ రకాల బ్యాగ్, బొమ్మలు కొనుగోలు చేసి తన కుమార్తెకు కానుకగా పవన్ కళ్యాణ్ ఇచ్చారు.లేపాక్షి సంస్థకు చెందిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలను పవన్ కళ్యాణ్ ఈరోజు(శుక్రవారం) పరిశీలించారు. అతిథుల గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. పవన్ కళ్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును కలుపుకుని కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధం చేయాలని తన పేషీ అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.







# నేరం ఒప్పుకున్న జానీ మాస్టర్..!

# కూతురి ముచ్చట తీర్చిన పవన్ కళ్యాణ్..

తద్వారా రాష్ట్ర కళాసంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఎంపిక చేసిన వాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని పవన్ సూచించారు. అతిథుల గౌరవార్ధం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా ఇచ్చే బడ్జెట్‌లో 40 శాతం మాత్రమే తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన 60 శాతం సొంత సొమ్ముతో కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధం చేయాలని పేషీ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## నేరం ఒప్పుకున్న జానీ మాస్టర్..!

లేడీ కొరియోగ్రాఫర్ పై లైంగిక దాడి కేసులో అరెస్టై చంచల్ గూడ జైల్లో ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రిమాండ్ రిపోర్టులో నార్సింగి పోలీసులు సంచలన విషయాలు పొందుపరిచారు. జానీ మాస్టర్ నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.

"2019లో జానీ మాస్టర్ కు, బాధితురాలకు పరిచయం ఏర్పడింది. దురుద్దేశంతోనే ఆమెను తన అసిస్టెంట్ గా చేర్చుకున్నాడు. 2020లో ముంబైలోని ఓ హోటల్ లో బాధితురాలిపై జానీ లైంగిక దాడి చేశాడు. అప్పుడు బాధితురాలి వయసు 16 ఏళ్లు. గత నాలుగేళ్లుగా బాధితురాలిపై పలుమార్లు జానీ మాస్టర్ లైంగిక దాడి చేశాడు. ఈ విషయం బయటకు చెబితే సినిమా అవకాశాలు రాకుండా చేస్తానని బెదిరించాడు. తనకున్న పలుకుబడితో ఆమెకు అవకాశాలు రాకుండా చేశాడు. జానీ భార్య కూడా బాధితురాలని బెదిరించింది" అని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో సంచలనంగా మారిన జానీ భాషా అలియాస్ జానీ మాస్టర్ ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. ఇవాళ జానీని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు జానీకి అక్టోబర్ 3వ తేదీ వరకు జుడిషియల్ రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు జానీని చంచల్ గూడ జైలుకి తరలిచారు. మరోవైపు జానీని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటికే జానీపై సెక్షన్ 376తో పాటు 323, 506తో పాటు పోక్సో యాక్ట్ (మైనర్ పై లైంగిక దాడి) కూడా పోలీసులు నమోదు చేశారు. జానీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలను ప్రస్తావించారు. నేరాన్ని జానీ అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు.

## యూనివర్సిటీ ప్రథమ స్థానం లో నంద్యాల వైద్య విద్యార్థి.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 20, రిపబ్లిక్ న్యూస్. :** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైద్య విద్యార్థుల మొదటి సంవత్సరం ఫలితాలను ప్రకటించడం జరిగింది. యూనివర్సిటీలోనే ప్రథమ స్థానం సాధించిన నంద్యాల మెడికల్ కళాశాల విద్యార్థి డివిఎన్ఎస్ మహేష్. 900 మార్కుల గాను 741 మార్కులు సంపాదించి యూనివర్సిటీ ప్రథమ స్థానాన్ని సంపాదించడంతో హర్షాతిరేకాలను వ్యక్తం చేసిన నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల విద్యార్థి మహేష్ ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపిన పలువురు. నంద్యాల గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థి పేరు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సువర్ణ అక్షరాలతో లెక్కించబడుతుందని పలువురు కొనియాడారు. రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వ ప్రైవేటు వైద్య కళాశాలలో ఉన్నప్పటికిని నూతనంగా ఏర్పడిన నంద్యాల వైద్య కళాశాల విద్యార్థి యూనివర్సిటీ ప్రథమ స్థానం సంపాదించడం ఇక్కడి అధ్యాపకుల నాణ్యమైన వైద్య విద్య నైపుణ్యత తెలియజేయ బడుతుందనడా నికి ఇదొక సాక్ష్యం అని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## తిరుమల లడ్డూ వివాదంపై పవన్ మరోసారి కీలక వ్యాఖ్యలు



తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం వైసీపీ హయాంలో వాడిన నెయ్యి కల్తీది అంటూ చెలరేగుతున్న వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి స్పందించారు. ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటమాడొద్దని చెప్పారు.

స్వచ్ఛమైన నెయ్యి ధర అధికంగా ఉంటుందని తెలిపారు. అంతమాత్రాన తక్కువ ధరకు వస్తుందని కల్తీ నెయ్యిని ఎలా కొంటారని నిలదీశారు. తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంపై జనాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, ల్యాబ్ పరీక్షలు చేయాలని కోరారని చెప్పారు. లడ్డూ గురించి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ టీటీడీ గత ఛైర్మన్‌తో పాటు ఈవో పట్టించుకోలేదని తెలిపారు.

తాను శ్రీవారి లడ్డూ కల్తీ అయిందన్న విషయం తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని గత వైసీపీ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యి కల్తీది అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసీపీ నేతలు అంటోన్న విషయం తెలిసిందే.

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా..



సింగరేణి కార్మికులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. భారీగా దసరా బోనస్ ప్రకటించింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు సైతం బోనస్ ప్రకటించింది ప్రభుత్వం. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించి.. సింగరేణి కార్మికులకు బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, డిప్యూటీ సీఎం.. ఒక్కో సింగరేణి కార్మికుడికి రూ. 1.90 లక్షలు బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది రూ. 20 వేలు అధికంగా ఇస్తున్నామన్నారు. చరిత్రలో మొట్టమొదటిసారి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేల బోనస్ ఇస్తున్నాం చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులది కీలక పాత్ర అని.. కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్మికులకు మొత్తంగా రూ. 796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నామని చెప్పారు. 2023-24 ఏడాదిలో సింగరేణి లాభాలు రూ. 4,701 కోట్లు అని వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. సింగరేణి లాభాల్లో వాటాను దసరా బోనస్‌గా కార్మికులకు ఇస్తున్నామని చెప్పారు.

రాష్ట్రానికి సింగరేణి తలమానికం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 2023లో సింగరేణి 4701కోట్ల లాభం గడించిందని.. సింగరేణి విస్తరణకు రూ. 2,289 కొట్లు పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించామన్నారు. మిగిలిన రూ. 2,412 కోట్లను ఒక్కో కార్మికునికి రూ. 1.90 లక్షలు చొప్పున పంచాలని నిర్ణయించామన్నారు. 41,837 మంది కార్మికులు సింగరేణిలో పనిచేస్తున్నారని భట్టి చెప్పారు. అలాగే 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎప్పుడు కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాలు పంచలేదని.. మొదటిసారి కాంట్రాక్టు కార్మికులకు రూ. 5 వేలు చొప్పున పంచుతున్నామని భట్టి తెలిపారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే పార్టీ తెలుగుదేశం పార్టీ.

### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్.
### టిడిపి ది పేదల ప్రభుత్వం ... మాది జవాబు దారి ప్రభుత్వం.
### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.






**నంద్యాల, సెప్టెంబర్ 20, రిపబ్లిక్ న్యూస్. ::** టీడీపీ ది పేదల సంక్షేమ ప్రభుత్వమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాని ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా



శుక్రవారం నంద్యాల నియోజకవర్గం నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర నుంచి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి మంత్రి ఫరూక్ శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లు రూ.3000 నుంచి ఒకే సారి రూ.4000 లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారన్నారు . ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారని . విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల 437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నీ ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు . పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం అన్నారు .అదే విధంగా నంద్యాల నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గ్రామానికి శ్మశానం , త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**జగన్ పాలనలో ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని దుస్థితి.**

జగన్ పాలనలో అన్ని రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదేళ్ల లో సాగిందని అన్నారు. జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ఆస్తులను కొట్టేయాలని ప్లాన్ వేశాడని. అది ఎన్నికల్లో పూర్తిగా బెడిసి కొట్టి ప్రజలు వైసిపి నీ తరిమి కొట్టారన్నారు . చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా విజయవాడ వరద బాధితులను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , స్పెషల్ ఆఫీసర్ (పిడి) , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి , జైనాబి , నాగార్జున , మాజీ కౌన్సిలర్లు వాకా శివ శంకర్ యాదవ్ , కృపాకర్ , వాకా వరప్రసాద్ యాదవ్ , మంజుల సుబ్బరాయుడు , గుద్దేటి వెంకటేశ్వర్లు , కొట్టాల శివ నాగిరెడ్డి , నూనెపల్లె జెపి , బ్యాంకు తిమ్మయ్య , వడ్డె జనార్ధన్ , షేక్ మున్నా , సాయిరాం , జోసెఫ్ , సంపంగి రామకృష్ణ , విజయ గౌరీ , నాగ రత్నమ్మ , సుంకన్న , రవి , భారతి, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ భవనాల వైపు బుల్డోజర్లు !

అనుమతులు తీసుకోకుండానే పార్టీ ఆఫీసుల నిర్మాణం..

నల్లగొండలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చివేయాలనే హైకోర్టు ఆదేశాలతో గులాబీ పార్టీలో అలజడి మొదలైంది. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించాలని భావించింది. ఇప్పటికే చాలా జిల్లాల్లో పార్టీ ఆఫీసులు నిర్మించగా, కొన్ని చోట్ల ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ ఆయా భవనాలపై ఫోకస్ చేసింది.

**హైకోర్టులో బీఆర్ఎస్ కు ఎదురుదెబ్బ..**

ముందుగా నల్గొండలో బీఆర్ఎస్ భవన్‌కు అనుమతులు లేవని%ా% ఆ భవనాలను కూల్చేయాలని రెండు నెలల క్రితం రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హుకుం జారీ చేయడంతో తేనె తుట్టె కదిలింది. మంత్రి కోమటిరెడ్డి హెచ్చరికలతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఎదురుదెబ్బ తగిలింది. దీంతో నల్గొండతో సహా మిగిలిన చోట నిర్మించిన బీఆర్ఎస్ భవనాలపైనా బుల్డోజర్ యాక్షన్ ఉంటుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**హైకోర్టు తీర్పుతో కూల్చివేతలు మొదలవుతాయా?**

ఏపీలో వైసీపీ ప్రధాన కార్యాలయానికి అనుమతులు లేవన్న కారణంతో రెండు నెలల క్రితం ఆ భవనాన్ని నేలమట్టం చేసింది ఏపీ ప్రభుత్వం. ఆ క్రమంలోనే ఇక్కడా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేయగా, నల్గొండతోపాటు సూర్యాపేట, భువనగిరి, పెద్దపల్లి, మహబూబాబాద్, భూపాలపల్లి, హన్మకొండ, జనగామల్లో భవనాలకు అనుమతిలేదని అధికారులు గుర్తించారు. దీంతో ఆయా కార్యాలయాలకు అప్పట్లోనే నోటీసులు జారీ చేశారు. ఐతే నల్గొండ భవనం విషయమై బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించడంతో మిగిలిన భవనాలపైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో నల్గొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చివేతకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని చెబుతున్నారు. ఇదే సమయంలో మిగిలిన కార్యాలయాల వైపూ బుల్డోజర్లు వెళ్లనున్నాయా అన్న చర్చ జోరుగా సాగుతోంది.

**కూల్చివేస్తే బీఆర్ఎస్‌కు రాజకీయంగా దెబ్బే..**

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యాలయాలను నిర్మించాలని భావించిన ఆ పార్టీ హైకమాండ్%ా% 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చాక కొత్త జిల్లాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు స్థలాలను కొనుగోలు చేసి ఆఫీసులు నిర్మించింది. ఇప్పటికే చాలా చోట్ల పనులు పూర్తయి కార్యాలయాలు ప్రారంభమయ్యాయి. ఎక్కడో ఒకటో రెండో మాత్రమే నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పుడు అనుమతులు లేవన్న కారణంతో ఆయా కార్యాలయాలను కూల్చివేస్తే బీఆర్ఎస్‌కు రాజకీయంగా దెబ్బేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చివేస్తే ప్రతీకార రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వంపై ఆ పార్టీ విమర్శలు గుప్పించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దీంతో ప్రభుత్వం భవనాల కూల్చివేతకే మొగ్గు చూపుతుందా? లేక రాజకీయ విమర్శలకు తావు లేకుండా ఇంకేమైనా చర్యలు తీసుకుంటుందా? అన్న సందేహాలు వ్యక్తవుతున్నాయి.

**గులాబీ దళాన్ని మానసికంగా దెబ్బతీయడం సాధ్యమా?**

ఇప్పటికే ఒకవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఆకర్ష్ వల వేసిన కాంగ్రెస్%ా%. 10 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుంది. ఇప్పుడు ఏకంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కూల్చివేత వైపు ఫోకస్ చేస్తుండటంతో రాష్ట్రంలో రాజకీయం వేడెక్కే పరిస్థితి కనిపిస్తోంది. అక్రమ నిర్మాణాలైనా ప్రభుత్వం తలుచుకుంటే క్రమబద్ధీకరించే అవకాశం ఉంటుంది. కానీ, బీఆర్ఎస్ అధిష్టానంపై మానసికంగా పైచేయి సాధించాలనే ఆలోచనతో కార్యాలయాలను కూల్చివేస్తే అది ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

**రేవంత్ సర్కార్ ఇప్పుడేం చేయబోతోంది?**

మొత్తానికి కాంగ్రెస్ బుల్డోజర్ ముందుకు కదిలే అంశంలో ఎప్పుడేం జరుగుతుందో అన్న ఉత్కంఠ మాత్రం జోరుగా సాగుతోంది. అనుమతి లేని నిర్మాణాల కూల్చివేత మొదలు పెడితే.. అది బిఆర్ ఎస్ కార్యాలయాలకే పరిమితం చేయడం సాధ్యం కాదు.. అలా ముందుకు వెళ్తే అనేక చోట్లు సామాన్యులు నిర్మించుకున్న భవనాలను కూల్చాల్సిన పరిస్థితి రావచ్చు.. దీంతో ప్రభుత్వం ఇప్పుడేం చేయబోతుందన్నది ఆసక్తిరేపుతోంది.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**పొదిలి,** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో రెండు నూతన సూపర్‌లగ్జరీ బస్సులను ఆయన ప్రారంభించా రు. ప్రస్తుతం వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తిస్థాయిలో ప్రజల కు వినియోగంలోకి తెస్తామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఎంత దూరమైన పోయే వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడన్నారు. అంతేకాకుండా జిల్లా ఏర్పా టుకు కూడా కట్టుబడి ఉన్నామని త్వరలోనే ముఖ్య మంత్రి ప్రకటన చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎం సుందరరావు, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, కుద్దూస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనీల్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇమాంమ్‌సా, మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణగీత, జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు రసూ ల్, శివాలయం మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, నాయకులు సోమయ్య, నరేష్, బెల్లంకొండ శ్రీనివాసరావు, రాజ, శ్రీదేవి ఆర్టీసీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో భూ ఆక్రమణలు పెద్ద ఎత్తున జరిగాయని వాటిని వెలికి తీస్తామని ఎమెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాల య అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో భూ భూతాలు ఇష్టా రాజ్యంగా కాలువలు, డ్రైనేజ్ స్థలాలను ఆక్రమించి కట్టడా లు కట్టి వ్యాపారాలు చేసుకుంటూ జేబులు నింపుకుంటు న్నాయన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించేది లేదని హెచ్చరించారు. భూ అక్రమా ర్కుల భారీ నుంచి ప్రజలను కాపడతా మన్నారు. వాటిని త్వరలోనే పరిశీలించి ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుడతామన్నారు. రూ.120 కోట్లతో ఇంటింటికి కొళాయి ద్వారా తాగునీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఫైర్‌స్టేషన్, పార్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పది రోజుల్లో రెండు కోట్ల నిధులతో ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న ఫైర్‌స్టేషన్ నిర్మాణం చేపట్టను న్నట్లు తెలిపారు. పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉన్నా వైసీపి ప్రభుత్వం ఐదేళ్ళలో ఒక్కరూపాయి ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిష నర్ శ్రీనివాసరావు, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





**వరద బాధితులకు విరాళం**

మార్కాపురం : విజయవాడ వర ద బాధితుల సహాయార్థం స్థానిక కమలా విద్యాసంస్థల యాజమాన్యం రూ.లక్ష విరాళాన్ని అందించింది. స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని కలిసి గురువారం విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.పవ న్‌కుమార్ చెక్కును అందించారు. కార్యక్రమంలో అపుస్మా నాయకులు గొట్టం మల్లికార్జున్ రెడ్డి, విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

**అన్న క్యాంటీన్ ప్రారంభం**మార్కాపురం : పేదవారి కడుపు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారా యణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురు వారం రాత్రి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం తొలిరోజు పేదలందరికీ అయ్యే ఆహార పదార్థాల ఖర్చును ఆయనే చెల్లించారు. అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అల్పాహారం, భోజనం అన్నా క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లిఖార్జున్, తాళ్లపల్లి సత్యనారాయణ, షేక్ మౌలాలి, మాలపాటి వెంకటరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

రైతుఆర్థిక

# అభివృద్ధి- ఎరువులతోనే సాధ్యం

## కొండ మాయ పల్లెలో వినూత్న అగ్రో టెక్ రైతు సదస్సులు





**ఆళ్లగడ్డ రుద్రవరం ప్రజా రిపబ్లిక్ న్యూస్ :** సేంద్రియ ఎరువు నేలను సారవంతం చేసి జీవం ఉన్నదిగా చేసే పోషకం అని వినూత్నఆగ్రోటెక్ ఎల్ .ఎల్ .పి మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్, యస్ ఓ మస్తాన్, ఎఫ్ ఏ, దస్తగిరి అన్నారు. శుక్రవారంఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని రుద్రవరంమండలం కొండ మాయ పల్లెలో రైతులకు సేంద్రుల సేంద్రియ ఎరువుల ఆవశ్యకత తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతన్నలు చేపట్టవలసిన అంశాలపై ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన రైతు సదస్సులను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు నేలను సారవంతం చేసి అధిక దిగుబడులు సాధించేందుకు దోహత పడతాయన్నారు. సేంద్రియ జీవన ఎరువులైన

"యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్,జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ (కే ఎం ఎస్- 22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తుందన్నారు కావున రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగం పెంచాలన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. పంట పొలాల్లో సూక్ష్మ ధాతు లోపాలను అదిగమించి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు. రైతు సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సేంద్రియ ఎరువులు ప్రయోజనాలపై రైతన్నలకు అవగాహన

### షణ్ముఖ అగ్రిటెక్ అసిస్టెంట్ ఏరియా సేల్స్ మేనేజర్ మధుసూదన్



**పల్నాడు జిల్లా న్యూస్,:** అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ అసిస్టెంట్ ఏరియా సేల్స్ మేనేజర్ ఎం.మధుసూధన్ అన్నారు.రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపల్ల గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన

వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు.శుక్రవరం రెంటపల్ల గ్రామం సత్తెనపల్లి మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు పత్తి వరి,మిర్చి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ఏరియా సేల్స్ మేనేజర్ఎం.మధుసూధన్ సార్ , సేల్స్ ఆఫీసర్ ఎం.దాసు, సీనియర్లు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ బిల్లా నవీన్ , పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేల సారవంతం సేంద్రియ ఎరువులతోనే సాధ్యం



### పంటల అధికదిగుబడి సాధించండి
### షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ రీజినల్ మేనేజర్ అర్జున్ రావు

**కాకినాడ జిల్లా న్యూస్:** అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ రీజినల్ మేనేజర్ అర్జున్ రావు అన్నారు.రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం ఎ కె మల్లవరం గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన

వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. శుక్రవరం కాత్రావులపల్లి గ్రామం కాకినాడ మండలం



వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు వరి,మినుము పంటల పై వచ్చే చీడపీడల గురించి వివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తుల గురించి రైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో రీజినల్ మేనేజర్ అర్జున్ రావు సార్ , సేల్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ గారు,డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ ఎస్.రవీందర్ రెడ్డి , ఫీల్డ్ అధికారి పి.శ్రీను మరియు బి సుబ్రమణ్యం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కట్టుకథలు చెప్పే జగన్ కు వాస్తవాలు రుచించవు.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబరు 20, రిపబ్లిక్ న్యూస్. :** ల్యాబ్ లో సాక్ష్యాధారాలతో సహా నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారన్న విషయం బట్టబయలైనా జగన్ తీరులో మార్పు రాలేదని, కొవ్వు కట్టుకథ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ల్యాబ్ నివేదికలు కట్టుకథలా? జంతువుల అవశేషాలు కట్టుకథలా? చేపనూనె, పందికొవ్వు ఉండడం కట్టుకథా? కట్టుకథలు చెప్పడం ఒక్క జగన్ రెడ్డికే చెల్లిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ఎంపీ బైరెడ్డి శబరి పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ పాపాలను కడిగేవాడు, కోరిన కోర్కెలు తీర్చేవాడు తిరుమల తిరుపతిపై కొలువుదీరిన శ్రీనివాసుడుఅని, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో రోజుకు 30వేలు-40వేల మంది దర్శించుకుంటారని, వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు నెలల తరబడి వేచిచూస్తారని, భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి లడ్డూ ప్రసాదం తీసుకుని, దాన్ని ఇంటికి తీసుకెళ్లి పూజ చేసి అందరికీ భక్తులు పంచుతారని, హిందువులు గోమాతను దేవతగా కొలుస్తారని, దేవుడితో సమానమైన గోమాంసం నూనెను లడ్డూలో వాడడం దుర్మార్గం అని, అత్యంత పాపం అన్నారు. తిరుమల తిరుపతి లడ్డూలో వాడే నెయ్యి కల్తీ చేయడం కంటే మరొక పాపం ఉండదని, ఈ పాపం జగన్మోహన్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వానిదేనని ఆమె ఆరోపించారు. హిందుత్వాన్ని నమ్మనివాళ్లు, హిందువులు కాని వాళ్లు అయినటువంటి వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను జగన్ చైర్మన్ గా చేశాడమే ప్రధాన పొరపాటు అని విమర్శలు చేశారు. వెంకటేశ్వరస్వామి ఓ నల్లరాయి అని, ఏడు కొండలు ఎందుకు? ఐదు కొండలు చాలు అని చెప్పి ఒక జీఓను వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని, 1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటీషు వాళ్లు వాడే బుల్లెట్లకు గోమాంసం ఉందని తెలిసి బ్రిటీషు వారిపై విపరీతమైన తిరుగుబాటు మొదలైన ఘట్టం భారతదేశ చరిత్రలో ఉందని, నేడు వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో గోమాంసం ఆనవాళ్లు, చేపనూనె ఉంది అంటే ఏం అనుకోవాలి? గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలకు గౌరవం, విలువ ఇవ్వని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, శ్రీశైలం లడ్డూలో చికెన్ ఎముక వైసీపీ పాలనలో కనిపించిందని నేను చెబితే ఎవరూ పట్టించుకోలేదని, దేవాలయాలు ఇంకా ఎందుకున్నాయి? మన దేవుళ్లు ఎందుకు ఉన్నారు? అని నాకు అనిపిస్తోందని, తిరుమల లడ్డూను కల్తీ చేసిన వారికి ఉరితీసినా తప్పుకాదు అని, ముఖ్యమంత్రి చంద్రబాబు కఠిన శిక్ష వేస్తారని ఆశిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుపతి లడ్డూ క్వాలిటీ ఎలా ఉందని ల్యాబ్ టెస్టుకు పంపారు అంటే సీఎం చంద్రబాబు చిత్తశుద్ధిని మనం అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంతకంటే మంచి ప్రభుత్వం ఉంటుందా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డూను కల్తీ చేసిన వైసీపీ దుర్మార్గులకు కఠిన శిక్ష పడాలని నేను కోరుకుంటున్నానని ఎంపీ శబరి అన్నారు.

# జిల్లా లో అధిక వడ్డీలు ఆన్లైన్ మోసాలు. భూకబ్జాలు.. మట్కా గంజాయి లాంటి అరాచకబాదుల్ని కఠిన చర్యలు చేపట్టండి.



### జిల్లా ఎస్పీకి వినతి


**నంద్యాల సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అధిక వడ్డీలు గంజాయి మత్తు పదార్థాలు ఆన్లైన్ మోసాలు. భూకబ్జాలు. తాగుబోతుల వీరంగం. దొంగతనాలు లాంటి అరాచక రౌడీ యి జాన్ని అడ్డుకట్ట వేసి అరాచక శక్తులపై కటిక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బృందం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారికి సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫకృద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.**

జిల్లా కేంద్రమైన నంద్యాల తో పాటు ఆళ్లగడ్డ నందికొట్కూరు ఆత్మకూరు. డోన్.బనగానపల్లె పాణ్యం నియోజవర్గాలలో అధిక వడ్డీలతో పేద ప్రజల రక్తం తాగుతూ భూకబ్జాలు.రౌడీయిజం ప్రజలను భయభ్రాంతు చేస్తున్నారని మరోవైపు ఆన్లైన్ మోసాలు. తాగుబోతుల వీరంగం మత్తు పదార్థాల వల్ల ప్రజలు యువత. ఆకర్షితులై బానిసలుగా తయారవుతున్నారని. మరోవైపు అధిక వడ్డీలు తెచ్చుకొని వాటిని తట్టుకోలేక ఆత్మహత్య వైపు మళ్ళీ వారి జీవితాలను. కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వాలు ఎన్నోసార్లు ఆన్లైన్ మోసాలను అరికట్టాలని ప్రయత్నించిన పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని వాటిని అరికట్టడం లో పోలీస్ వ్యవస్థ సరైన నిర్ణయాలను తీసుకొని వాటి నుండి పేద ప్రజలను కాపాడాలని అన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఆన్లైన్ మోసాలతో యువకుడు. ఆర్టిఓ ఏజెంట్ కరిముల్లా. ఉపాధ్యాయుడు ఖలీల్ ఆత్మ హత్యలు చేసుకోవడం అధిక వడ్డీల వల్ల మున్సిపల్ కార్మికుడు.దొంగతనం నేరంతో అబ్దుల్ సలాం కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని ఇటువంటి సంఘటనలు జరుగుతున్న ప్రజలు వాస్తవాలు తెలుసుకోకుండా మోసపోతున్నారని ఆవేదనతో తెలిపారు.

నంద్యాల పట్టణం లో ని ఒకటవ టౌన్ పరిధిలో రోజు రోజుకు తాగుబోతుల వీరంగం. అధిక వడ్డీలు వసూలు చేయడానికి రౌడీయిజం చేస్తున్నా వారిపై రైల్వే స్టేషన్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న మహిళలు.ప్రజలు అక్కడి రౌడీ. తాగుబోతుల మూక లతో భయభ్రాంతులకు గురవుతున్నారని ఇలాంటి వారిపై పోలీసు వ్యవస్థ వీటిని అరికట్టే దిశలో ప్రయత్నించి ప్రజలను ఇలాంటి మోసాలకు. మోసపోకుండా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే చర్యలు చేపట్టాలని పై నాయకులు కోరారు.

# నాటు సారా స్థావరాల పై పోలీసుల దాడి



**నంద్యాల క్రైమ్, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా జలదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని డి.రంగాపురం గ్రామము ఫారెస్ట్ ప్రాంతంలో నాటు సారాయిని తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి సుమారు 20 ప్లాస్టిక్ డ్రమ్ములు, 15 మట్టి కుండలు, 2500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 100 లీటర్ల నాటసారాను సీజ్ చేయడం జరిగింది. ఎరుకుల ఈశ్వరయ్య, ఎరుకుల శంకర్ లు డి.రంగాపురం గ్రామము అను వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకొని పారిపోయినాడు. వారిపైన కేసు నమోదు చేయడమైనది. నాటు సారా నిర్మూలనకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీస్ స్టేషన్లో పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా నాటుసారా తయారి, రవాణా, అమ్మకం చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పలుమార్లు కేసులలో పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



# మెడిసిన్ సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించిన జనసేన నాయకులు



**నందికొట్కూరు, సెప్టెంబర్20,(రిపబ్లిక్ న్యూస్) :** 2024 నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి కష్టపడి చదివి మెడిసిన్ లో సీటు సాధించిన నందికొట్కూరు నియోజకవర్గ విద్యార్థులను జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రామ థియేటర్ యజమాని రామిరెడ్డి, బి మధు, సంపత్, మారుతి ఫోటో స్టూడియోశుక్రవారం ఘనంగా సత్కరించారు. బాలరాజులు పుష్ప రాజు కుమార్ ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు రామిరెడ్డి, సంపత్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి మెడిసిన్ లో సీటు సాధించిన విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. మీకు ఎప్పుడు ఏ అవసరం ఉన్న కూడా మా జనసేన నాయకుల దృష్టికి తీసుకువస్తే అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాజు,రమణ, తిక్క రాజు ,నాగరాజు, రహిమాన్, మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రగతి చంద్రబాబుకే సాధ్యం.



**వెలుగోడు సెప్టెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర ప్రగతి చంద్రబాబుకే సాధ్యమని మండల నాయకుడు కృష్ణారెడ్డి అన్నారు .చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నాడు

వెల్పునూర్ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వంఅందరి మంచి కోరుతూ, రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి కూటమి ప్రభుత్వం అని పేరు పొందింది అన్నారు.కూటమి సర్కారు, దిగ్విజయంగా వందరోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం పోస్టర్ ని స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణ ,ఎంపీడీవో అమానుల్లా లు విడుదల చేశారు. ఈ వంద రోజుల్లో నిరుద్యోగులకు డియస్సి నోటిఫికేషన్, వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయల పెన్షన్, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ .ప్రభుత్వ ఉద్యోగులకు 1 వ తేదీన జీతాలు,5 రూపాయలకు పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు లాంటి పథకాల గురించి వేల్పునూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి నాయకులు అధికారులు తెలియజేశారు .

ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ నాయకులు పోతం క్రిష్ణరెడ్డి, అన్నారాపు శంకర్ రెడ్డి, అంకిరెడ్డి, శంకర్ రెడ్డి, పరమేష్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్ కి 2,50,000 చెక్కులను అందించిన నంద్యాల పుర ప్రముఖులు.



**నంద్యాల, సెప్టెంబర్ 20, రిపబ్లిక్ న్యూస్. ::** రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి ఎం రవీంద్రారెడ్డి 2,00,000 , గెలివి చైతన్య 25,000 , కడియాల వెంకట కిషోర్ (డాక్టర్ కిషోర్) 25,000 మొత్తం 2,50,000 రూపాయల చెక్కులను విజయవాడ వరద బాధితుల సహాయార్థం మంత్రి ఫరూక్ కి అందజేయడం జరిగింది .. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం మంత్రి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , కడియాల శ్రీహరి రావు , జి వెంకటేశ్వర్లు , కటకం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి.

### భావితరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణన్ని అందించాలి. కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి

**కడప, సెప్టెంబరు,20 (రిపబ్లిక్ న్యూస్):** కడప జిల్లాలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి అన్నారు.శు క్రవారం స్థానిక మునిసిపల్ హై స్కూల్ మెయిన్ ప్రాంగణ మైదాన ఆవరణలో నగర పాలక సంస్థ, పర్యావరణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరు నా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి తొలుత మొక్కలు నాటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని భావితరాలకు ఆరోగ్యవంతమైనవాతావరణాన్ని అందించాలన్నారు. వాతావరణం లో సమతుల్యతను పాటించకపోతే అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. మానవ అవసరాలను తీర్చుకుంటూ పర్యావరణాన్ని కూడా కాపాడాలని అన్నారు. ప్రకృతిని నష్టపరిచే చర్యలు చెయ్యరాదని అది ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని ప్రకృతిని జాగ్రత్తగా కాపాడుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున మొక్క నాటడం ఎంతో సంతోషకరమైన విషయమని చెట్టు తల్లిలాంటిదని అన్నారు.

నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటిపర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కకు బాధ్యతగా సంరక్షించాలని అన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఇంటి పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

**స్వచ్ఛతాహి సేవ పై కొందరి అభిప్రాయాలు:**

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరిట మొక్క నాటడం పాఠశాలలలో నిర్వహించడం చాలా అవసరమని తద్వారా విద్యార్థులకు పర్యావరణం పట్ల, కాలుష్య నివారణ మొదలగు అంశాలపై ప్రాక్టికల్ గా తెలియజేయడం జరుగుతుందని భావితరాలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.కడప ఎంఈఓ గంగిరెడ్డి చెట్లు ప్రకృతి ఇచ్చిన వరం చెట్లు నాటడం వల్ల కాలుష్య నివారణ జరిగి ఆ మంచి వాతావరణం అందుతుందని, సమస్త మానవాళికి బంగారు బాట వేస్తుందని పర్యావరణ వలన అనేక జబ్బులను నివారించవచ్చునని, వృక్షో రక్షిత రక్షితః అన్నారు. రిటైర్డ్ స్కూల్ హెడ్మాస్టర్ చెంచు రెడ్డి-





3) తల్లి పేరు నా మొక్కలు నాటడం ఎంతో గర్వించదగ్గ విషయమని పర్యావరణం కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

**కళాకారుడు ఉపేంద్ర**

తొలుత స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర లు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇంజనీరు శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, నగర పాలక సంస్థ, పర్యావరణ శాఖ, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### కడప నగరంలో మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప, సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్) :** అతి తక్కువ ధరకు పేదల కడుపు నింపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని.. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కడప నగరంలోని జెడ్పి కార్యాలయం, పాత బస్టాండు, మున్సిపల్ కార్యాలయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రారంభించారు. డిఆర్వో గంగాధర్ గౌడ్, కెఎంసి కమీషనర్ వై.ఓ. నందన్ లతో కలిసి క్యాంటీన్ లలో బోజనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు ఆకలి అవస్థలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం అధికారం6లోకి రాగానే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో దశలవారీగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు.. స్థానిక పేదలకు కాకుండా జిల్లా నుండి వివిజధా అవసరాల నిమిత్తం కడపకు వచ్చే పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడనున్నాయన్నారు.

ఆ రోజు పేదలకు ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ అందించాలని తపించారని.. అదే ఆలోచనతో.. 2014-19 సమయంలో చంద్రబాబు అన్న క్యాంటీన్లనుతీసుకొచ్చారన్నారు. అయితే ఆ క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసి వేయించిందన్నారు. ఎన్నికల సమయంలోనే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు గారు.ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీని నెరవేరస్తూ కడపలో మూడు క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. గతంలో కడప నగరానికి వచ్చే పేదలకు, కూలీలు, యాచకులకు అన్న క్యాంటీన్లు తక్కువ ధరకే అన్నం పెట్టాయని.కానీ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా వీటిని మూసివేశారన్నారు. ఇప్పుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించడంపై ఎంతో మంది హర్షం వ్యక్తం చేస్తున్నారని.. రానున్న రోజుల్లో మరిన్ని క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకితీసుకొస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, తెదేపా నాయకులు గోవర్ధన్ రెడ్డి తెదేపా, జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్నాం

### ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ చేసుకుంటుంది. రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.





**కోవెలకుంట్ల, సెప్టెంబరు 20, రిపబ్లిక్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోవెలకుంట్ల మండలం గులదుర్తి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గ్రామ సర్పంచు, తాసిల్దారు, ఎంపీడీఓ, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం రహిమాన్ పురం గ్రామంలో కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం మండ్లె%శీ% గ్రామంలో గిత్త జయ సూర్య ఇది మంచి ప్రభుత్వం - ప్రజావేదిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. గత ప్రభుత్వం కంతుల వారీగా చెల్లించిన రీతిలో కాకుండా రెండవ నెల పెంచిన రు.1000 కలిపి మొత్తం 4000 రూపాయల పెన్షన్ అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి





ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. త్వరలో బనగానపల్లి నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్ల ప్రారంభానికి వేగంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి వివరించారు. భూ తగాదా సమస్యలను ప్రజలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి సోమవారము అర్జీల రూపంలో వినతులు స్వీకరించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా వేదికలో భూసార పరీక్షల నిర్వహణపై పలువురు రైతులు మంత్రిని కోరగా పరీక్షలకు సంబంధించి అగ్రికల్చర్ టెస్టింగ్ ప్రయోగశాలలో పరికరాల ఏర్పాటుకు 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా రైతులకు వివరించారు. గులదుర్తి గ్రామంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలో సమస్యలపై లేవనెత్తిన అంశాలపై మంత్రి ప్రస్తావిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా కాలువలో కూడిక తీయడం, పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడం, రహదారుల గుంతలను పూడ్చడం తదితర ప్రజా అవసరాల సమస్యలన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నా మన్నారు.

గుల్లదుర్తి గ్రామంలో వెయ్యి ఇళ్ళు, 3500 మంది జనాభా ఉందని ప్రజల ఆకాంక్షలు, అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజలు మంత్రికి వివరించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పొలం పిలుస్తోంది గోడపత్రికను, ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను మంత్రి, కలెక్టర్ ఆవిష్కరించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# నడి సెంటర్లలో

**పిల్లలతో భంగాకు విక్రయాలు సాగిస్తున్న ముష్టి మాఫియా**
**నిద్రపోతున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు**
**దుకాణాలలో మగ్గిపోతున్న చిన్నారులు**
**నిర్లక్ష్యంగా బాలకార్మిక నిర్మూలన అధికారులు**
**కార్యాలయాలు ఉన్న తనిఖీలు సున్నా**

# బిక్షమెత్తుకుంటున్న బాల్యం






**నంద్యాల అర్బన్, సెప్టెంబర్ 20, రిపబ్లిక్ న్యూస్, (పి రవికుమార్).**

జిల్లా కేంద్రం నంద్యాల నడి సెంటర్లలో చిన్నారులు, పిల్లలు బిక్షమెత్తుకుంటున్న పట్టించుకొనే నాధుడే కరువయ్యాడు. ఏదో మారుమూల ప్రాంతంలోచిన్నారులతో బిక్షం ఎత్తిస్తున్నారని అనుకున్నారంటే మీరు పొరబడ్డట్టే నిత్యం వేల మంది పట్టణ ప్రజలు, అధికారులు, న్యాయ శాఖమంత్రి ఎన్ ఎండి ఫరూఖ్ కార్యాలయంకు ప్రతి రోజు వెళ్లే దారిలో ఉన్నసెంటర్లు శ్రీనివాససెంటర్, సంజీవనగర్ గేట్, బస్టాండ్ ప్రాంతాలలో నెలలు నిండిన చిన్నారులతో కొందరు కిలాడి మహిళలు బిక్షమెత్తుకుంటూ ఉంటారు. పిల్లలతో ఎర్రని ఎండలో ఒంటిపైన షర్టు కూడా లేకుండా గాంధీ వేషధారణలో ప్రతి రోజు నడిసెంటర్ లో బిక్షమెత్తిస్తున్న అధికారుల కంట మాత్రం కనబడదు. అంతే కాకుండా రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాలలో బంగాకు విక్రయించే ముఠా బిక్షమెత్తుకునే పిల్లలను తమ స్వార్థం కోసం బంగాకు విక్రయం కోసం వాడుకుంటున్నారు. ఒకవేళ పోలీసులకు బంగాకు విక్రయిస్తూ దొరికిన



మైనర్ల పై కేసు తీవ్రత తక్కువగా ఉంటుందని ఈ ఉచ్చులో చిన్నారులను బలిచేస్తున్నారు. క్రాంతినగర్ నుండి చాపిరేవుల మద్యలో నివాసం ఉంటున్న బిక్షగాళ్ళ ముఠా చాపిరేవులలోని క్రింది స్థాయి రాజకీయ నాయకులతో సత్సంబంధాలు పెట్టుకొని ఎవరైన సామాజిక కార్యకర్తలు పిల్లలతో బిక్షమెత్తించడం తప్పని చెబితే వారిని బెదిరిస్తుండటంతో వీరి మాఫియాకు అడ్డం లేకుండా పోతుంది. బిక్షమెత్తిస్తుంటే తనిఖీలు చేసి వారిని ప్రభుత్వ సెంటర్లలో, దత్తత కేంద్రంలో చేర్చాల్సిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. కేవలం కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు బాలకార్మిక దినోత్సవం రోజున వారోత్సవాలు, పక్షోత్సవం, మాసోత్సవాల పేరిట అట్టహాసంగా లక్షల రూపాయలతో కార్యక్రమాలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఉన్న తనీఖీలు సున్నాగా ఉండటంతో చిన్నారులను బిక్షగాళ్ళుగా మార్చుతున్న మాఫియా పేట్రేగిపోతున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో బడికి వెళ్ళి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన చిన్నారులు తల్లిదండ్రుల దురాశ, కొందరి యజమానుల అత్యాశతో అడుక్కుంటూ వీధుల పాలవతున్నారు. బిక్షమెత్తుకుంటున్న బాలలు పెరిగి ఇదే వాతావారణంలో పెద్దయ్యాక ఆయా తల్లిదండ్రులు, యజమానుల సంరక్షణలో వీరిని సంఘవిద్రోహ శక్తులుగా మార్చేందుకు వెనుకాడరు.

**సరియైన సిబ్బంది ఆర్థిక వనరులు లేవు–డీసీపిఓ**

జిల్లాలో కొత్తగా ప్రత్యేక దత్తత కేంద్రాన్ని ఏర్పాటు చేశారు కానీ ఇప్పటివరకు సరైన సిబ్బందిని ఆర్థిక వనరులను ఏర్పాటు చేయలేదు త్వరలో జిల్లా కలెక్టర్ అదనపు సిబ్బందిని ఆర్థిక వనరులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు మా దృష్టికి వస్తే బిక్షమెత్తుకుంటున్న పిల్లలను గుర్తించి ప్రత్యేక దత్తత కేంద్రాలలో ఉంచి వారి బాగోగులు చూసుకుంటాము.

## దుకాణాలలో మగ్గిపోతున్న చిన్నారులు

పట్టణంలో పలు దుకాణాలలో, కూరగాయల మార్కెట్ నందు చిన్నారులను నిబంధనలకు విరుద్ధంగా నామ మాత్రపు జీతాలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు ఎట్టి పరిస్థితులలోను దుకాణాలలో పని చేయడానికి నియమించుకోకూడదు. 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలు ప్రత్యేక పరిస్థితులలో హానికరమైన ప్రదేశాలలో పని చేయకుండా సాధారణ పరిస్థితుల మధ్య ముందస్తు అనుమతులతో పని చేయవచ్చునని నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రతి నెల పట్టణంలో తనిఖీలు చేయ వలసిన బాల కార్మిక నిర్మూలన అధికారులు, వైద్యారోగ్య శాఖ, రెవెన్యూ, ఎంపిడిఓ, మున్సిపాల్టీ సంబంధిత కార్యాలయం అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం చిన్నారుల పాలిట శాపంగా మారింది. దీంతో దుకాణాల యజమానులు ఆడింది ఆటా ఇచ్చింది జీతంగా మారింది. ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రం తనిఖీల పేరిట అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.



మా దృష్టికి తీసుకొని వస్తే చర్యలు తీసుకుంటాం –బాల కార్మిక నిర్మూలన అధికారులు


ప్రతి బుధవారం బాల కార్మికులు ఎక్కడైనా పనిచేస్తున్నారేమోనని తనిఖీలు చేస్తూ ఉంటాము మీ దృష్టికి ఏమైనా వస్తే మాకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాము.







## డెల్టా దేవాలయాన్ని కూల్చే కుట్ర



రాజ్యకాంక్షతో రాష్ట్ర ద్రోహులు ప్రకాశం బ్యారేజ్ కూల్చడానికి కుట్రచేశారు. ఉనికే ప్రశ్నార్థకం అయిందన్న ఉక్రోషంతో ఏపీలో విపరీత, విష పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. స్వలాభం కోసం వరదల సమయంలో ప్రకాశం బ్యారేజ్ ధ్వంసం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటానికి కూడా వెనకాడని విష సంస్కృతి రాష్ట్రంలో నెలకొన్నది.

కృష్ణా నదిపై బెజవాడ వద్ద ఆనకట్ట నిర్మాణానికి పూర్వం డెల్టా ప్రాంతంలో పల్లెలన్నీ కడు దీనావస్థలో ఉండేవి. కృష్ణా నదిలో పారే నీరు వృథాగా సముద్రం పాలు అయ్యేది. సాగునీరు లేక నేల నిస్సారమై పంటలకు నోచుకోక బీడు పడి ఉండేవి. నదికి ఇరువైపులా ఉన్న కరకట్టలు తగినంత ఎత్తు లేకపోవడంతో వరద నీరు గట్ల మీదుగా పొర్లి పరిసర గ్రామాలు నీట మునిగేవి. చెరువులు, బావుల కింద పరిమిత విస్తీర్ణంలో మాత్రమే రైతులు వరి పంట పండించేవారు. మిగిలిన ప్రాంతం అంతా ఆరుతడి పంటలే. అనావృష్టి పరిస్థితుల్లో తినడానికి తిండి కూడా కరువే. తరచుగా సంభవిస్తున్న కరువు నుంచి కృష్ణా డెల్టాను పరిరక్షించి, సాగునీటి వసతి కల్పించడానికి కృష్ణా నదిపై బెజవాడ వద్ద ఆనకట్టను నిర్మించాలన్న ఆలోచన ఉండేది. 1792లో సర్వేయర్ జనరల్ మేనేజర్ అలెగ్జాండర్ బీట్సన్ సూచనలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపి, నివేదికను పంపమని మద్రాస్ ప్రభుత్వం ఖగోళ శాస్త్రజ్ఞుడు మైకెల్ టాపింగ్‌ను ఆదేశించింది. ఆయన మూడు సంవత్సరాలు కృష్ణా నది ప్రవాహ ప్రాంతాన్ని విస్తృతంగా సర్వే చేసి, బీట్సన్ సూచనలు బలపరుస్తూ, కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణమెంతో అవసరమని తన నివేదికలో పేర్కొన్నారు. కానీ అప్పటి ప్రభుత్వం ఆ నివేదికను పట్టించుకోలేదు.

కృష్ణా డెల్టా ప్రజల నుండి ఆనకట్ట నిర్మాణం చేపట్టాలని పెద్ద ఎత్తున వత్తిడి, వినతులు రావడంతో ప్రభుత్వం దిగి రాక తప్పలేదు. అప్పుడు కృష్ణా డెల్టాకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి వివరంగా ప్రతిపాదనలు పంపమని ప్రభుత్వం సివిల్ ఇంజనీరు లెఫ్టినెంట్ హెచ్ఏ లేక్‌ను ఆదేశించింది. కృష్ణా డెల్టాకు సాగునీటి సౌకర్యం సమకూర్చడమనేది ప్రజల జీవన్మరణ సమస్యే కానీ, లాభ నష్టాల వ్యవహారం కాదని ఆయన బలంగా చెప్పారు. దాంతో అప్పటికే గోదావరి నదిపై ఆనకట్ట నిర్మాణాన్ని చేపట్టిన ఆర్థర్ కాటన్ మార్గదర్శకత్వంలో రూపొందించబడిన కృష్ణా ఆనకట్ట ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించి 1851లో ఆమోదించింది. కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణం, ప్రధాన కాలువల తవ్వకం పనులు 1852లో ప్రారంభమై 1855 నాటికి పూర్తయ్యాయి.

మొదట్లో ఈ ఆనకట్ట ద్వారా 5,80,000 ఎకరాలకు మాత్రమే సాగునీటి సౌకర్యం కల్పించారు. తర్వాత 1925లో ఆరు అడుగుల తలుపులను బిగించడం వల్ల ఆయకట్టు 12 లక్షల ఎకరాలకు పెరిగింది. ఒక శతాబ్దకాలం డెల్టా ప్రాంతానికి ఆయువు పోసి సిరులు పండించిన ఆనకట్ట క్రమంగా శిథిలావస్థకు చేరి 1952 సెప్టెంబర్ 9న గండిపడింది. అప్పుడు మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు శిథిలావస్థకు చేరిన ఆనకట్ట స్థానంలో బ్యారేజిని నిర్మించాలని అత్యవసర ఆదేశాలు ఇచ్చారు. వెంటనే బ్యారేజి నిర్మాణం ప్రారంభమై 1957 డిసెంబర్ 24 నాటికి పూర్తి అయింది. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి దీనిని జాతికి అంకితం చేశారు. దానివల్ల కృష్ణా డెల్టా ఆయకట్టు 13.75 లక్షల ఎకరాలకు స్థిరీకరించబడింది. ప్రకాశం పంతులు చొరవ వల్లనే ఈ బ్యారేజిని చేపట్టినందువల్ల దానికి ప్రకాశం బ్యారేజ్ అని నామకరణం చేశారు.

బ్యారేజ్ నిర్మాణంతో కృష్ణా, గుంటూరు జిల్లాలు సర్వతోముఖాభివృద్ధి సాధించాయి. ఆనాడు ఎటువంటి ఆధునిక సౌకర్యాలు లేక నిస్తేజమై, ఒక కుగ్రామంగా పడి వున్న బెజవాడ ఈనాడు సకల సౌకర్యాలతో విజయవాడగా సర్వతోముఖాభివృద్ధి చెంది నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజధాని అమరావతికి కేంద్ర స్థానంగా ఉందంటే, కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు పాడిపంటలతో, పసిడి రాసులతో, సిరిసంపదలతో తులతూగుతూ, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారంటే దానికి కారణం కాటన్ దొర%–%ప్రకాశం పంతులు గారి చలవే. ఆనాడు ప్రజల కోసం పాటుపడే మహామహులకు జన్మనిచ్చిన తెలుగుగడ్డపై ఈనాడు ఇటువంటి రాష్ట్రద్రోహులు ఉండటం తెలుగుప్రజల దౌర్భాగ్యం. విజ్ఞతతో వ్యవహరించాల్సిన విపక్షం విధ్వంసానికి పూనుకోవడం గర్హనీయం. స్వలాభం కోసం అంతులేని కక్షతో 13.75 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరుబీ విజయవాడ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు రోజుకు 2000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికిబీ విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు నగరాలకు త్రాగునీరు అందించే ప్రకాశం బ్యారేజీని బోట్లతో ఢీ కొట్టి బ్యారేజి కూల్చే కుట్రకు పాల్పడ్డారు వైసీపీ నాయకులు. భారీ బరువున్న బోట్లతో ఢీకొడితే బ్యారేజి గేట్లు దెబ్బతిని కొట్టుకుపోవాలని, ప్రభుత్వాన్ని బదనాం చెయ్యాలన్న దురుద్దేశంతో మొత్తం అయిదు బోట్లతో బ్యారేజి గేట్లను ఢీ కొట్టే విధంగా ప్లాన్ చేశారు. వైసీపీకి చెందిన మూడు రంగులు వేసిన పడవలను విడివిడిగా నది ఒడ్డున లంగరు వేసి ఉంచాలి. కానీ ఇక్కడ మాత్రం ఇసుక నింపిన మూడు పడవలను జట్టుగా కలిపి ప్లాస్టిక్ తాళ్లతో కట్టి నదిలోకి వదలాల్సిన అవసరం ఏమిటి?

ఏ పడవకు ఆ పడవను లంగరేసి గట్టిగా కట్టమని స్థానికులు హెచ్చరించినా, బోట్ల యజమానులు పట్టించుకోలేదని, ఆ బోట్లు బ్యారేజీని ఢీ కొడితే బ్యారేజి దెబ్బతినే ప్రమాదం ఉందని చెప్పినా నిర్లక్ష్యం చేశారని పోలీసులకు స్థానికులు కొందరు చెప్పారు. ఒక్కొక్క బోటు వంద టన్నుల బరువుతో 67, 69, 70 గేట్ల కౌంటర్ వెయిట్లను బలంగా ఢీకొట్టడంతో ఆ సిమెంటు దిమ్మెలు దెబ్బతిన్నాయి. వాస్తవానికి అవి గేట్లను గనుక ఢీకొట్టి ఉంటే. భారీగా నష్టం వాటిల్లి ఉండేది.

దాదాపు 170 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రకాశం బ్యారేజీకి ఇటీవల రికార్డు స్థాయిలో 11.42 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలో కుట్రపూరితంగా ఐదు బోట్లు గేట్లను బలంగా ఢీకొట్టి బ్యారేజి డ్యామేజి అయ్యే విధంగా వ్యవహరించారు. 1857 నుంచి లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న బ్యారేజి కూల్చివేసి రాష్ట్రాన్ని అంధకారం చేయాలని, బ్యారేజి దిగువన ఉన్న వందలాది ఊళ్లను, లక్షలాది ప్రజలను జల సమాధి చేసేందుకు ఈ కుట్ర పన్నారు. తమ స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను, ఆస్తులను కూడా పణంగా పెట్టడానికి సైతం వెనకాడటం లేదు వైసీపీ నేతలు. ఆ పార్టీ నాయకుల సైకోయిజం రాష్ట్రానికి పెను ప్రమాదంగా, శాపంగా పరిణమించింది. ప్రభుత్వం విచారణ జరిపి, ప్రకాశం బ్యారేజిని ధ్వంసం చేయాలని చూసిన వారిని కఠినంగా శిక్షించాలి.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com